వాయిస్ టుడే

హైదరాబాద్
సోమవారం, 27 నవంబరు, 2023



## మార్పు రావాలి.. కాంగ్రెస్ గెలవాలి..

**మేమంటే భయంతోనే సీఎం మెదక్ కు రెండుసార్లు వచ్చారు**

**దత్తత గ్రామాల్లో సైతం అభివృద్ధి శూన్యం**

**చివరికి డప్పుల్లో కూడా కమీషన్లులే**

**పద్మను ఇంటికి పంపాలి..**

**మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు..**

**చేతి గుర్తుకే ఓటేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపు**



మెదక్ వాయిస్ టుడే ప్రతినిధి:- కేసీఆర్ ప్రభుత్వం మన బిడ్డలకు ఉద్యోగాలు ఇచ్చారా..? కేసీఆర్ కుటుంబానికే నాలుగు ఉద్యోగాలు వచ్చాయి కదా.. పదేళ్ల పాటు బీఆర్ఎస్ కు అవకాశం ఇస్తే ఏం అభివృద్ధి చేశారు.. ఈ సారి మార్పు కావాలి.. అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మెదక్ మండల పరిధిలోని పాతూర్, తండాలు, తిమ్మనగర్, రాయిన్ పల్లి, మల్కాపూర్ తండా, మక్తభూపతి పూర్ తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ.. మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మండలంలోని పలు గ్రామాలను దత్తత తీసుకుందని, ఆమె దత్తత తీసుకున్న గ్రామాల్లో సైతం అభివృద్ధి శూన్యమని మైనంపల్లి రోహిత్ ఆరోపించారు. చివరికి డప్పుల్లో సైతం కమీషన్లు తీసుకున్నారని, ఎన్నడూ మెదక్ రాని సీఎం కేసీఆర్.., మేమంటే భయం వేసే రెండుసార్లు మెదక్ వచ్చాడని రోహిత్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పాలన మొత్తం కమీషన్ల పాలనే సాగిందని, ప్రజల దోచుకొని దాచుకొని బొర్రలు పెంచారని మండిపడ్డారు. మన ఎమ్మెల్యే పద్మా రెడ్డి భర్త దేవేందర్ రెడ్డి ఏడుపాయల అమ్మవారి సొమ్మును సైతం వదల్లేదని ఆరోపించారు. పక్కనున్న సిద్దిపేట ఎలా ఉంది.. మన మెదక్ ఎలా ఉందో ప్రజలు ఒకసారి ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ గెలుపు ఎంతో దూరంలో లేదని ఇక పద్మ ఇంటిబాట పట్టక తప్పదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం దక్కిందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎకరాకు రైతుబంధు రూ. 15 వేలు అందించడమే కాకుండా ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శంకర్, ఉపాధ్యక్షులు గట్టాగౌడ్, ఎంపీటీసీలు శ్రీహరి, ప్రభాకర్, సిద్దాగౌడ్ యూత్ అధ్యక్షుడు రాజు, బీసీ సెల్ అధ్యక్షుడు మురళీ, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు హాఫీజ్ మోల్సాబ్, నాయకులు నాగరాజు, తుల్యా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు..**

**- మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు సతీమణి శివాని రెడ్డి**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తారని మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు సతీమణి శివాని రెడ్డి అన్నారు. ఆదివారం మెదక్ మండల పరిధిలోని మాచవరం గ్రామంలో సర్పంచ్ సంధ్యారాణి శ్రీనివాస్ చౌదరి తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివాని మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధిష్టానం సౌమ్యుడు ప్రతిభావంతుడైన డా. మైనంపల్లి రోహిత్ రావు ను ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిపిందని తెలిపారు. భారీ మెజారిటీతో గెలిపించి మెదక్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలందరికీ రూ.500లకే సిలిండర్ అందిస్తామన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద భూమి ఉన్న రైతులతోపాటు కౌలు రైతులకు ఏడాదికి రూ 15 వేలు అందజేస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ం

## ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డిని ఒక్కసారి గెలిపించి అసెంబ్లీకి పంపించండి

### కర్నాటక రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మందముల పరమేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కర్నాటక రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి ప్రజలను కోరారు. ఉప్పల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి గెలుపు కోసం కర్నాటక రవాణా మంత్రి రామలింగారెడ్డి ప్రచారం జోరుగా నిర్వహించారు. హబ్సిగూడ డివిజన్ లోని స్ట్రీట్ నెం.1, స్ట్రీట్ నెం.2, పి అండ్ టి కాలనీ, హరిజన బస్తీల్లో కాంగ్రెస్ కే ఓటు వేయాలని కర్నాటక మంత్రి రామలింగారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగాచర్లపల్లి డివిజన్ లోని పెద్ద చర్లపల్లిలో జరిగిన అయ్యప్ప పూజలో పాల్గొని,అయ్యప్ప స్వాములతో పాటు కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ ఎమ్మెల్యేగా తనను ఒక్కసారి గెలిపించాలని ఈ సందర్భంగా మంద ముల్ల పరమేశ్వర్ రెడ్డి ప్రజలను కోరారు.



# దుబ్బాకలో దుమ్మురేపిన కెసిఆర్

## నేను బై ఎలక్షన్లలో ప్రచారానికి రాలే.. వస్తే ఓడించే పోదును




దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) నవంబర్ 26, దుబ్బాకలో గులాబీ జెండా ఎగరవేయాలి దుబ్బాకతో ప్రత్యేక అనుబంధము ఉంది ఇక్కడే చదువుకున్న.. దుబ్బాక దీక్షతోనే వస్తా ఈ స్థాయికి ఎదిగిన. . ప్రభాకర్ రెడ్డి మంచోడు. . ఆశీర్వదించాలి దుబ్బాక సభకు పోటెత్తిన జన ప్రవాహం, గులాబీ శ్రేణుల్లో వెల్లివిరిసిన నూతన నొత్సాహం దుబ్బాక ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పోయిన ఉప ఎన్నికల్లో నేను ఇక్కడికి రాలే వస్తే ఓడించే పోయేవాడిని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. దుబ్బాకలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. తెలంగాణ కోసమే బి.ఆర్.ఎస్ పుట్టిందని. . చావుకు సిద్ధంగా ఉన్నానని పేగులు తెగేదాకా పోరాటం చేశామన్నారు.

తెలంగాణను ఓడ కొట్టేదే కాంగ్రెస్ అని, హైదరాబాదును ఆంధ్రప్రదేశ్లో విలీనం చేశారన్నారు. .. 2014 ముందు మన కష్టాలు ఎలా ఉన్నాయో తెలుసు. .. కరువు కాటకాలు, ఆకలి చావులు, ఆత్మహత్యలు, వలస బతుకులు, రైతన్నల హరిగోశలు చూశాం, 1969 లో ఉద్యమం చేస్తే 400 మందిని పొట్టన పెట్టుకున్నారు. .. 2004లో తెలంగాణ ఇస్తా అంటే. . కాంగ్రెస్తో పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చి మోసం చేసింది. . తిక్క రేగి కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని అమరన దీక్ష చేస్తే తెలంగాణ ప్రకటించారు మల్ల మోసం చేశారు మల్ల పెద్ద ఉద్యమం చేస్తేనే జాతీయస్థాయిలో పోరాటం చేస్తేనే తెలంగాణ ఇచ్చారు కష్టాల తెలంగాణను దారిలోకి తేవడానికి జీవి ఆర్ రెడ్డి ని తీసుకొని అభివృద్ధి సంక్షేమం కోసం ప్రణాళికలు రచించడం జరిగిందన్నారు 200 పింఛన్ తో ఏం వాయిదా పింఛన్ అంటే రెండు పూటల తినేలా చూడాలని 1000 చేసుకొని మల్ల 2000 చేసుకున్నామన్నారు రేపు 5000 చేసుకుందాం అన్నారు అమ్మాయి పెళ్లి కోసం లక్ష ఇస్తున్నాం, అమ్మ ఒడి వాహనం ద్వారా ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచిత పరోత్సవం కెసిఆర్ కిట్టు అందిస్తున్నాన%శీ% రైతులు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయి దుబ్బాకలో 600 ఇట్లు వేస్తేనే నీళ్లు పడతాయి పోసే బోరు ఎప్పుడూ ఆగిపోయేదో తెలియదు కొబ్బరికాయ తంగేడు కట్టే పట్టుకొని బోరు పాయింట్లు చూసేవారు నీటి తీరువ రద్దు రైతుబంధు కూడా రైతు బీమా కూడా తెచ్చినాము 7515 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నాము 55 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ రైతులకు చేసిందేమీ లేదని నేడు డోకా మాటలు మాట్లాడుతున్నారు ఉత్తంకుమార్ రెడ్డి రైతుబంధు దుబారా అంటారు దుబ్బాక కాదు నాయనా 16 వేలు చేసుకుందాం రేవంత్ రెడ్డి 3 గంటల కరెంటు సరిపోతుంది అంటారు సరిపోతుందా అని ఆయన ప్రశ్నించారు తెలంగాణ రైతులకు 24 గంటల కరెంటు కావాలి ఇస్తున్నాం రైతుల భూముల బాధ నాకు తెలుసు మూడు ఏళ్లు కష్టపడి ధరణి తెచ్చాం గతంలో భూమి ఎప్పుడు మారేది తెలియదు. నేను మీ బొటన వేలు లేకుండా భూమి మార్చి అధికార ముఖ్యమంత్రి కి కూడా లేదు రాహుల్ గాంధీ ధరణిని తీసుకెళ్లి బంగాళాఖాతంలో వేస్తా అంటారు భూమత అంటారు భూమత కాదు భూమేత కావచ్చు అన్నారు ధరణి పోతే ఆగం కామ అని ప్రశ్నించారు నేడు రైతు బంధు ఇస్తున్నాం ఆదుకుంటున్నాము ధరణి తీసివేస్తే అన్ని బందు అవుతాయి కైలాసం ఆటలో పెద్ద పాము మిగిలినట్లు అవుతుంది అవినీతి మొదలవుతుంది

**సేవ చేయాలని చూస్తే చంపాలని చూస్తారా.**

చీమకు దోమకు కూడా హాని చేయని వ్యక్తి ప్రభాకర్ రెడ్డి. . ఎవరికి అన్యాయం చేయలేదు గర్వపడలేదు ప్రజల్లో కలిసి పోయాడు దుబ్బాకలో ఎప్పుడైనా కత్తిపోట్లు చూషమా మనం తలచుకుంటే ఆగేది ఉందా అలాంటి వ్యక్తిపై కత్తిపోట్లతో చంపాలని చూస్తారా తెలియగానే హరీష్. . నేను వెళ్ళాము చాలా బాధేసింది ఉప ఎన్నికల్లో ఎన్నో వాగ్దానాలు చేశారు ఏకాన పని జరిగిందా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉంది 157 మెడికల్ కళాశాలలో ఇచ్చారు తెలంగాణలో ఏర్పాటు చేయాలని 100 ఉత్తరాలు మోడీకి వ్రాశాను ఒకటి లేదు జిల్లాకు ఒక్క నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా 100 ఉత్తరాలు మోదీ గారికి వ్రాసిన ఒక్క నవోదయ కళాశాల ఇవ్వలేదు ఒక్కటి ఇవ్వని వారికి ఓట్లు ఎందుకు వేయాలి అని ప్రశ్నించారు బిఆర్ఎస్ వస్తే భూములు గుంజుకుంటామని ఊర్లు పోతాయని అంటున్నారు జూటా మాటలు మాట్లాడుతున్నారు. గుంజుకోవడం కాదు పరంపోవు భూములకు పట్ట ఇస్తాం అమ్ముకునే అవకాశం ఇస్తామన్నారు తెల్లగా అవుతున్న తెలంగాణలో ఆగం చేసే ప్రయత్నం చేస్తున్నారు మా ప్రభాకర్ రెడ్డి చిన్న కోరికలు కోరారు ప్రభాకర్ రెడ్డి గెలవగానే ఇక్కడ నెల రోజుల్లో దుబ్బాకకు రెవెన్యూ డివిజన్ 2 3 మండలాలకు డిగ్రీ కళాశాలలో మంజూరు చేస్తామన్నారు మల్లన్న సాగర్ కట్టుకున్నాం కొడవలి వాగు నాడు కరువుతో ఉండేది నేడు ఎలా ఉంది నిండుకుండలా మారింది హల్ది వాగులో నీళ్లు పారుతాయి అనుకున్నావా ఇక్కడి దేవుళ్ళు గుడులు నాకు తెలియనివి చావు రేకులకుంట మల్లన్న కొడవలి రామలింగేశ్వర ఆలయం బాగు చేసుకుంటాం దుబ్బాకకు ఔటర్ రింగ్ రోడ్డు చేసుకుందాం ప్రజాస్వామ్య వ్యవస్థలో బాగా ఆలోచించాలి పరినీతి చెందాలి మన దగ్గర అలా లేదు ఎన్నికలు రాగానే మాయమాటలు చెబుతారు ఓటు అని వజ్రాయుధం ను సద్వినియోగం చేసుకోవాలి తలరాత మార్చుకోవాలి ఆగమాగం చేస్తే అనుభవించాలి నిజాలు గమనించాలన్నారు వేల సంఖ్యలో ప్రజానీకం తరలి రావడంతో సభ సక్సెస్ అయింది

**దుబ్బాక గడ్డమీద బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలి**

**-మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు**

దుబ్బాకలో పోయిన ఉప ఎన్నికల్లో ఏం కోల్పోయామో ఏం కావాలో ప్రజలకు అర్థమైందని మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు పేర్కొన్నారు 3 ఏళ్లలో పైసా అభివృద్ధి జరిగిందా అని ఆయన ప్రశ్నించారు ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు ప్రభాకర్ రెడ్డికి పట్టం కట్టితేనే దుబ్బాక అభివృద్ధి సాధ్యమవుతుందని బిఆర్ఎస్ శ్రేణులు బిఆర్ఎస్ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నా శేష జీవితం మీకే అంకితం దుబ్బాక గల్లి గల్లి సీఎం కేసీఆర్ గారికి తెలుసు చంపాలని చూశారు మీ ఆశీస్సులతో బ్రతికి బయటపడ్డ. . బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అబద్ధాలు చెప్పే రఘునందన్ గెలిచాడు ఏం చేయలేదు మూడు ఏళ్లలో ప్రజలు ఏం కోల్పోయారో గుర్తించారని మెదక్ ఎంపీ దుబ్బాక బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు దుబ్బాకలో ఎమ్మెల్యేగా సేవలు చేయాలని సీఎం కేసీఆర్ గారు ఆశీర్వదించి పంపించారు ఊర్లు పోతాయని పవర్ ప్లాంట్ అంటూ డోకా మాటలు మాట్లాడుతున్నారని ప్రజలు నమ్మవద్దన్నారు కత్తిపోటుకు గుర్తు నేను బాధపడుతుంటే కోడి కత్తి అంటూ నీచ నికృష్ట రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తొమ్మిది ఏళ్లు ఎంపీగా మచ్చలేని రాజకీయ జీవితం నాది

దుబ్బాక మున్సిపాలిటీ కి ఔటర్ రింగ్ రోడ్డు కావాలి. దౌల్తాబాద్, మిరుదొడ్డి, చేగుంటలో, డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసుకోవాలి. దుబ్బాకలో మీ సహకారంతో బాలాజీ దేవాలయం అద్భుతంగా నిర్మించుకున్నాం. రామలింగేశ్వరాలయం అభివృద్ధికి మీ నిధులు కావాలని నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కావాలని సీఎం కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే జీవితాంతం సేవ చేసి రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. ....

## కాళేశ్వరం ప్రాజెక్టు జాతీయ హోదా విషయంలో కెసిఆర్ ఏనాడు భారత ప్రధానమంత్రి మోడీని కలవలేదు

**కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా.. భువనగిరి ఖిల్లను చూస్తే చాలా భాద అనిపించింది**

**కోటను 25కోట్లతో అభివృద్ధి చేస్తాం...కేంద్ర హోం మంత్రి అమిత్ షా**

**గూడూరు నారాయణరెడ్డిని గెలిపించండి: కేంద్ర హోం మంత్రి అమిత్ షా**



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- కాళేశ్వరం ప్రాజెక్టు జాతీయ హోదా విషయంలో కెసిఆర్ ఏనాడు కూడా భారత ప్రధానమంత్రి మోడీని కలవలేదని, కేసీఆర్ అబద్దాలను చెబుతున్నారని కేంద్ర హోంశాఖ మాత్యులు అమిత్ షా అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాయిగిరిలో జరిగిన భువనగిరి బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా విచ్చేశారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉన్నా ప్రాంతానికి వచ్చినందుకు నేను ఎంతో అదృష్టవంతున్నని,భువనగిరి ఖిల్లను చూస్తే చాలా భాద అనిపించింది కోటను 25కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధే పనులు తప్పా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి శూన్యమని, కేంద్ర నిధులు పంపిస్తే రాష్ట్రం షోపుటఫ్ చేస్తుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం వారిని అమలు చేయకుండా అట్టి నిధులు స్వాహా చేస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ లో బిజెపి అధికారంలోకి వస్తే మూసి ప్రక్షాళన చేస్తామని,తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు.నిరుద్యోగ భృతి నిరుద్యోగులకు ఇస్తానని కేసీఆర్ మాట తప్పారని,భూదాన్ పోచంపల్లిలో వినోదాభావే భూదాన్ ఉద్యమం చేస్తే,ఇప్పుడు కేసీఆర్ భూ కబ్జా ఉద్యమం చేస్తున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు.కెసిఆర్ రాష్ట్రంలో వేలకోట్ల రూపాయల భూమిలను కబ్జా చేశాడని,బిజెపి అధికారంలోకి రాగానే కెసిఆర్ అవినీతిపై విచారణ జరిపి జైల్లో పెడతామని, తెలంగాణలో బిఆర్ఎస్ కు విఆర్ఎస్ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ కు ఓటు వేస్తే కెసిఆర్ కు వేసినట్టేనని,2014 ,2018 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ లో చేరారన్నారు. ఎస్సీ వర్గీకరణకు బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని,

బిఆర్ఎస్ సర్కార్ మిషన్ భగీరథ, మద్యం కుంభకోణాల్లో, ఓ ఆర్ ఆర్ కుంభకోణాలలో ఇరుక్కుపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమేనని, దీంతో బడుగు బడుగు బలహీన వర్గాలకు తగు న్యాయం జరుగుతుందన్నారు. జరగనున్న ఎన్నికల్లో భువనగిరి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న గూడూరు నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఈ సందర్భంగా కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ఓటర్లను అభ్యర్థించారు.

## ట్రిబుల్ ఐటీ బాసరలో ఉరి వేసుకుని మరో విద్యార్థి ప్రవీణ్ మృతి

**(ముథోల్ నియోజకవర్గం ఆర్సీ ఇంచార్జ్ వాయిస్ టుడే ప్రతినిధి)**

ఆర్జియుకేటి ట్రిబుల్ ఐటీ బాసర యూనివర్సిటీలో బీటెక్ ఈఈఈ ఫస్ట్ ఇయర్ చదువుతున్న అబ్బాయి హాస్టల్లో ఉరి వేసుకొని చనిపోయారు. వివరాల్లోకి వెళితే.. అబ్బాయి పేరు ప్రవీణ్ (18) ఊరు నాగర్కర్నూల్ జిల్లా తొడకర్తి విలేజ్ తల్లిదండ్రులు పద్మ చంద్రయ్య లుగా గుర్తించారు. కొన్ని సంవత్సరాల క్రితం నిరుపేదల పిల్లల ఉన్నత చదువుల కోసం అప్పటి ముఖ్యమంత్రి కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అతి ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన ఈ యూనివర్సిటీ గత రెండు సంవత్సరాలుగా విద్యార్థినీ విద్యార్థుల మరణాలకు నిలయంగా మారింది. 2021-22, 22- 23 విద్యా సంవత్సరానికి గాను కనీసం త్రాగడానికి నీరు లేక, తినడానికి సరైన తిండి లేక, పురుగుల అన్నం, కప్పులు, రేకుల షెడ్లు చదువుకోవడానికి బుక్స్ ఇవ్వరు, లాప్టాప్స్ ఇవ్వరు, కనీసం వేసుకోవడానికి డ్రెస్సులు కూడా ఇవ్వని పరిస్థితిల్లో ఎస్ జి సి (స్టూడెంట్ గవర్నమెంట్ కౌన్సిల్) స్టూడెంట్ కమిటీ ఆధ్వర్యంలో అదేవిధంగా పేరెంట్స్ కమిటీ అధ్యక్షతన అందరు కలిసి అటు ప్రభుత్వాన్ని, అప్పుడున్న ఇన్చార్జి వీసి తదితరులను గట్టిగా అడిగి ప్రెస్ మీట్ లు, ధర్నాలో నిర్వహించగా.. అప్పుడున్న ఇన్చార్జి విసి తప్పుకోగా,వెంటనే ప్రభుత్వం స్పందించి ఒక డైరెక్టర్ ను ఒక ఇన్చార్జి విసిని అపాయింట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కూడా 9000 మంది విద్యార్థిని విద్యార్థులు వారం రోజులపాటు 24 గంటలు రాత్రి అనక పగలనక నిరాహార దీక్షలు చేయడంతో స్పందించిన ప్రభుత్వం వారిని అప్పాయింట్ చేయడం జరిగింది. కోట్ల రూపాయలు వెచ్చించి విద్యార్థిని విద్యార్థులకు సదుపాయాలు కల్పిస్తున్నామని, లాప్టాప్స్ ఇస్తున్నామని, డ్రెస్సులు ఇస్తున్నామని అసెంబ్లీలో చెప్పిన విద్యాశాఖ మంత్రి ,ఇవన్నీ సదుపాయాలు ఉంటే మరి పిల్లలు ఎందుకు చనిపోతున్నారని అటు విద్యార్థి లోకం, ఇటు తల్లిదండ్రులు, పేరెంట్స్ కమిటీ ప్రశ్నిస్తున్నారు. ఆరు నెలల క్రితమే ఒక అమ్మాయి నాలుగో అంతస్తు నుంచి కిందపడి చనిపోయిన విషయం మరవకముందే, మళ్లీ ఈరోజు ఒక అబ్బాయి అదే హాస్టల్లో ఉరి వేసుకొని చనిపోవడం చాలా బాధాకరం. కనీసం విద్యార్థిని విద్యార్థులకు కౌన్సిలింగ్ క్లాసెస్ ఉన్నాయా అంటే లేవు, కనీసం వీసి విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడే అవకాశం ఉందా అంటే లేదు, కనీసం రెగ్యులర్ అధ్యాపకులు ఉన్నారంటే లేరు, బీటెక్ ఫస్టియర్ విద్యార్థిని విద్యార్థులకు లాప్టాప్స్ ఉన్నాయంటే లేవు, మరి ఏమున్నాయి యూనివర్సిటీలో అంటే విద్యార్థినీ విద్యార్థులను అతి భయంకరమైనటువంటి రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పేరుతో విద్యార్థిని విద్యార్థులు బయటకు రాకుండా, తల్లిదండ్రులు లోపటికి ఇవ్వకుండా, సెక్యూరిటీతో నిర్బంధించడమే వీరికి ఉన్నటువంటి ఏకైక మార్గంగా కనబడుతుంది. మొన్ననే ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు డిస్క్ టాప్ కంప్యూటర్స్ అరెంజ్ చేస్తామని, అదేవిధంగా బీటెక్ నాలుగు సంవత్సరాల విద్యార్థిని విద్యార్థులకు కచ్చితంగా లాప్టాప్స్ ఇవ్వాలని వీసీని, డైరెక్టర్ ను, అధ్యాపకులను కోరడం జరిగింది.కానీ ఈరోజు వరకు ఆరు నెలలు అవుతున్న బీటెక్ ఫస్టియర్ విద్యార్థిని విద్యార్థులకు లాప్టాప్స్ ఎందుకు ఇవ్వలేదని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.